# ఆదిలాబాద్-మంచిర్యాల



నేటి దినపత్రిక
# సూర్య

www.suryaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్



మంగళవారం 07 మే, 2024, పేజీలు 04


## విద్యార్థులు భవిష్తత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

### ....జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**అదిలాబాద్ ,06మే, సూర్య మేజర్ న్యూస్**



విద్యార్థులు భవిష్తత్తు లో ఉత్తమ విద్యను అభ్యించి,ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా ఆకాంక్షించారు.ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత 10/10, జి పి ఎ సాధించిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థులకు,తల్లిదండ్రులకు ప్రధానోపాధ్యాయులకు అభినందనలు తెలియజేశారు. 10/10 జీపిఏ సాధించిన విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయిలో నిలవాలని, మన జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. బాసర ట్రిపుల్ ఐటి వంటి మంచి



కళాశాలలో సీటు సాధించి, ఉన్నత చదువుల్లో రాణించాలని అన్నారు. విద్యార్థులు తల్లిదండ్రులు కన్నా కలలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా 10/10 జిపిఏ సాధించిన 46 మంది విద్యార్థులకు కలెక్టర్ శాలువ, డిక్షనరీ, సర్టిఫికెట్లతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇఓ ప్రణీత, ట్రెయిని కలెక్టర్,ఆయా పాఠశాలల ప్రధానపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సింబల్ లోడింగ్ యూనిట్ల స్టోరేజ్ గదిని పరిశీలించిన

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి**
**6 మే ,సూర్య మేజర్ న్యూస్**




సింబల్ లోడింగ్ యూనిట్ల స్టోరేజ్ గది వద్ద పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటామని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని స్టోరేజీ గదిలో భద్రపరిచిన సింబల్ లోడింగ్ యూనిట్లని రాజకీయపార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, 001 సిర్పూర్ సహాయ ఎన్నికల అధికారి దీపక్ తివారి, 005 ఆసిఫాబాద్ సహాయ ఎన్నికల అధికారి దాసరి వేణుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్కు ఉపయోగించిన సింబల్ లోడింగ్ యూనిట్లను స్టోరేజీ గదిలో భద్రపరిచి గదికి సీలు వేయడం జరిగిందని తెలిపారు. స్టోరేజీ వద్ద భద్రత పటిష్టంగా వుండేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. సిసి కెమెరాలను నిత్యం పర్యవేక్షించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ



కార్యక్రమంలో ఆసిఫాబాద్ తహశీల్దారు శ్రీనివాసరావు, ఎన్నికల సూపరిండెంట్ మధుకర్, నాయబ్ తహశీల్దారు జితేందర్, రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## అటవీ అధికారులు వర్సెస్ గ్రామ ప్రజలు

### - వడ్ల కళ్ళం కేటాయించాలని ఎఫ్ఆర్ఓను నిలదీసిన గ్రామస్తులు

**కడెం,మే 6, సూర్య మేజర్ న్యూస్ :**



నిర్మల్ జిల్లా కడెం మండలంలోని కొత్త మద్దిపడగ గ్రామ సమీపంలో గల అటవీశాఖ భూమిలో గతంలో ఉన్న వడ్ల కళ్లం వద్ద ఇటీవల మైసంపెట్,రాంపూర్ పునరావాస గ్రామాలను అటవీ శాఖ అధికారులు అక్కడికి తరలించారు. దీంతో కొత్త మద్దిపడగ గ్రామస్తులకు వడ్ల కళ్ళం కొరత ఏర్పడింది. వడ్ల కల్లానికి అటవీ శాఖ స్థలం కేటాయించకపోవడంతో పాత కళ్ళం పక్కన ఉన్న నర్సరీ ప్రాంతంలో సోమవారం రైతులు వడ్లు పోసేందుకు యత్నించిగ కడెం ఎఫ్ఆర్ఓ అనిత అడ్డుకున్నారు. దీంతో తమకు వడ్ల కళ్ళం కేటాయించాలని ఎఫ్ఆర్ఓను గ్రామస్తులు నిలదీశారు. గ్రామ రైతాంగానికి న్యాయం చేయాలని రైతులు డిమాండ్ చేశారు. కాగా అక్కడనుండి వెళ్లిపోయిన ఎఫ్ఆర్ అనిత మళ్లీ ఘటన స్థలానికి తాసిల్దార్ సుజాతతో కలిసి వెళ్లి సమీపంలో ఉన్న ఓపెన్ ప్రాంతంలో వడ్లు పోసేందుకు అనుమతులు ఇస్తామని తెలుపడంతో గ్రామస్తులు,రైతులు ఆందోళన విరమించారు.



## నిర్మల్ జిల్లాలో న్యాయవాదుల విధులు బహిష్కరణ

**నిర్మల్ ప్రతినిధి**
**మే 6, సూర్య మేజర్ న్యూస్**



ఖానాపూర్కు చెందిన న్యాయవాదిపై శుక్రవారం ఇద్దరు దుండగులు హత్యా ప్రయత్నం చేశారు. ఈఘటనను ఖండిస్తూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులను బహిష్కరించారు. న్యాయవాదుల పరిరక్షణ చట్టం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మహేందర్, ఉపాధ్యక్షురాలు కవితా రెడ్డి, లైబ్రరీ సెక్రటరీ అర్చన, తదితరులు ఉన్నారు.

## షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధం

**నిర్మల్,మే 6,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లా కేంద్రంలోని బాగులవాడ వాల్మీకి నగర్లో షార్ట్ సర్క్యూట్లో ప్రమాదవశాత్తు ఓ ఇంటికి నిప్పు అంటుకుంది. విషయాన్ని తెలుసుకున్న స్థానికులు మంటలను ఆర్పి వేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లోని నిత్యావసర సరుకులతో పాటు పలు సామాగ్రి దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు లక్ష యాభై వేల రూపాయల ఆస్తి నష్టం సంభవించిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని వేడుకున్నారు.



సూర్య www.suryaa.com



## విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడంలో పఠన నైపుణ్యం గొప్పది

### - కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి ,6 మే ,సూర్య మేజర్ న్యూస్**

బాల్యం నుండే విద్యార్థుల్లో పఠనాసక్తిని పెంపొందించడం ద్వారా వారిలో మౌఖిక భాషా వికాస అభివృద్ధితో పాటు అభ్యసన సామర్థ్యాలను పెంపొందించవచ్చునని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ ఛాంబర్లో అడిషనల్ కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్తో కలిసి రూమ్ టు రీడింగ్ ప్రచార పోస్టర్లను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి సెలవుల్లో విద్యార్థుల్లో అభ్యసన కొనసాగింపు కొరకు రూమ్ టు రీడ్ ఇండియా ట్రస్ట్, జిల్లా విద్యాశాఖ వారి సహకారంతో రూపొందించిన 040-4520-9722 నెంబర్కు డయల్ చేయడం ద్వారా విద్యార్థులకు ఆకర్షణీయమైన అభిరుచి కలిగించే తెలుగు కథలు లభ్యమవుతాయని తెలిపారు. ఇవి విద్యార్థులు చదవటం ద్వారా పఠనాసక్తితో పాటుగా శ్రవణ, ఆలోచన నైపుణ్యాన్ని పెంపొందిస్తాయని చెప్పారు. జిల్లాలోని వివిధ పాఠశాలల్లో అమలవుతున్న ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించారు.

## వైభవంగా సీతారాముల కళ్యాణం

**లక్ష్మణ చాంద: మే 6,సూర్య మేజర్ న్యూస్:**

మండల కేంద్రంలోని పూజారి ప్రహ్లాద్ శర్మ పద్మావతి దంపతులు వారి కుటుంబ సమేతంగా కలిసి సోమవారం రోజున వారి ఇంటి ముందు ఉన్న హనుమాన్ ఆలయం వద్ద వేద పండితుల మంత్రోచ్ఛారణాల మధ్య సీతారాముల కల్యాణాన్ని వైభవోపేతంగా నిర్వ హించి తమ మొక్కుబడిని తీర్చుకున్నారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరైనారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు ఈటల శ్రీనివాస్, వీడిసి సభ్యులు దొంతుల రాజు, రవి కిరణ్, సోమన్న, గరి పెల్లి రాజు, నాగన్న, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చి సహకరించిన వీడిసి సభ్యులకు గ్రామ పెద్దలకు గ్రామస్తులకు పూజారి ప్రహ్లాద్ శర్మ కృతజ్ఞతలు తెలిపారు.

## పనిచేయని బోర్వెల్

### -పట్టించుకోని అధికారులు

### - తాగునీటికి ఇబ్బంది పడుతున్న కాలనీవాసులు

**శ్రీరాంపూర్, మే 6, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ మున్సిపాలిటీ కృష్ణ కాలనీ, రెండో వార్డులో గల లక్ష్మీ నగర్ లో బోర్ పనిచేయక 20 రోజులు అవుతుంది. స్థానిక ప్రజలు మున్సిపాలిటీలో ఫిర్యాదు చేసిన తర్వాత, బోర్ తీసుకెళ్లి ఇప్పటికి 18 రోజులవుతుంది, కానీ ఇప్పటికి బోర్ రిపేర్ చేయించి ఫిట్టింగ్ చేయలేదు అని, స్థానిక ప్రజలు అంటున్నారు. అసలే వేసవికాలం నీరు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి బోర్ను రిపేర్ చేయించి అమర్చగలరని కాలనీవాసులు కోరుతున్నారు.



## సేయింట్ లూయిస్ ఐటీఐ కలశాల పై చర్యలు తీసుకోవాలి :విద్యార్థి సంఘాలు

**మంచిర్యాల టౌన్, మే 6, సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లిలో గల సేయింట్ లూయిస్ ఐటీఐ



కళాశాల పై చర్యలు తీసుకోవాలని ఐటీఐ మంచిర్యాల జిల్లా కన్వీనర్ ఎం. చందర్ టిబియువి,జెవిఎస్. ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేధిక (టివియువి.) రాష్ట్ర కార్యదర్శి చిప్పకుర్తి శ్రీనివాస్, జాతీయ విద్యార్థి సమేక్య (జెవిఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బెల్లంపల్లిలో నడుస్తున్న సేయింట్ లూయిస్ ఐటిఐ కళాశాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని అదేవిధంగా కళాశాలలో మౌలిక వసతులు లేకుండా నిర్వహిస్తున్నారని, కళాశాలలో క్లాసు రూములు కూడా సరిగ్గా లేవని రేకుల షెడ్లలోనే పాఠాలు బోధిస్తున్నారని,కళాశాలలో క్లాస్ రూములు సరిగ్గా లేకున్నా కళాశాలను నడిపిస్తున్నారని,విద్యార్థులకు మాయమాటలు చెప్పి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు. ఐటీఐ కలశాలలో ఒక్క ప్రిన్సిపాల్ రూమ్ నే మెయింటైన్ చేస్తున్నారని అన్నారు .ఐటీఐ కళాశాల లో పాఠాలు చెప్పడానికి సరైన విద్యాబోధకులు లేరాని,ఐటీఐ కళాశాలలో నిబంధనలు పాటించడం లేదని అన్నారు.ఫైర్ సేఫ్టీ లేకుండా కళాశాల నడిపిస్తున్నారని, కళాశాల ఎక్యూప్మెంట్ కూడా సరిగ్గా లేవని విద్యార్థులు వాటిని చూసిన దాఖలు కూడా లేవని,ప్రశ్నించే విద్యార్థులను బయభ్రాంతులకు గురిచేస్తున్నారని వెంటనే కన్వీనర్ స్పందించి సేయింట్ లూయిస్ ఐటిఐ కళాశాలపై చర్యలు తీసుకొని,కళాశాల గుర్తింపు రద్దు చేసి విద్యార్థులకు న్యాయం చేయాలి అని కోరారు.

## ఆసిఫాబాద్‌లో నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకి న్యాయం చేయాలి

### - బీసీ సంక్షేమ సంఘం

### జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్

**ఆసిఫాబాద్ ప్రతినిధి ,6 మే ,సూర్య మేజర్ న్యూస్**

ఆసిఫాబాద్‌లో నీట్ పరీక్ష రాసిన విద్యార్థులకి న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ రూప్నర్ రమేష్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు ఆవిడపు ప్రణయ్ కుమార్ అన్నారు జిల్లా కేంద్రంలోని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన నీట్ ఎగ్జామ్‌కు హాజరై ఎగ్జామ్ రాసిన విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంగ మారిందని జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ మోడల్ స్కూల్లో నీట్ పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయగా ఈ పరీక్షా కేంద్రంలో 323 మంది విద్యార్థులకు గాను 299 మంది విద్యార్థులు హాజరై ఎగ్జామ్ రాశారు.దేశవ్యాప్తంగా విద్యార్థులకు ఎన్ టి ఏ అందించిన పేపర్ ఒకటైతే ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఆసిఫాబాద్ మోడల్ (ప్రయివేట్ ) స్కూల్లో అందించిన పేపర్ మారడంతో విద్యార్థుల భవిష్యత్తు గందరగోళంగా మారిందని దీనిపై ఎక్సమ్ కండక్ట్ చేసిన సిటీ కోఆర్డినేటర్ ను వివరణ కోరగా ఎస్బిఐ బ్యాంకు నుండి తీసుకురావలసిన పేపర్ కు బదులు కెనరా బ్యాంకు నుండి తీసుకువచ్చిన పేపర్ను విద్యార్థులకు అందించడంతో ఈ పరిస్థితి నెలకొందని తెలిపారు. కానీ ఎన్టిఏ నుండి మేలు(మేయిల్ )ఆధారితం గానే ఆ క్వశ్చన్ పేపర్ తీసుకువచ్చి విద్యార్థులకు అందించడం జరిగిందని అన్నారని అన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో నీట్ ఎగ్జాం రాసిన విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారడంతో ఏం చేయాలో తెలియక గందరగోళంగా అయోమయంగా మారింది. దీనిపై ఎన్టిఏ స్పందించి ఎగ్జామ్ రాసిన విద్యార్థులకు న్యాయం చేయాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షులు బొట్టుపల్లి ప్రశాంత్, బీసీ మండల్ కమిషన్ ఆసిఫాబాద్ కన్వీనర్ పిప్రే సాయి తదితరులు ఉన్నారు.

## వేసవిలో ఆయిల్ ఫామ్ రైతులు జాగ్రత్త తీసుకోవాలి

### - జిల్లా ఉద్యానవన శాఖ అధికారి వెంకటేశం

**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 మే సూర్య మేజర్ న్యూస్**

వేసవిలో ఆయిల్ ఫామ్ రైతులు జాగ్రత్తలు పాటించాలని జిల్లా



ఉద్యాన శాఖ అధికారి వెంకటేశం అన్నారు. వేసవిలో ఆయిల్ పంపట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సోమవారం కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని జిల్లా ఉద్యానవన కార్యాలయంలో అధికారులతో కలిసి జిల్లా ఉద్యానవధి అధికారి వెంకటేశం సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సుమారు 900 నుండి 1000 ఎకరాలు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని. ఎండలు ఎక్కువ కావడంతో భూగర్భ జలాలు అడుగంటుకుంటున్నాయి ఈ సమయంలో ఆయిల్ ఫామ్ రైతులు తప్పకుండా ఇ జాగ్రత్తలు పాటించాలని పేర్కొన్నారు.ఒకటి నుండి మూడు సంవత్సరముల వయస్సు గల ఆయిల్ పామ్ తోటలలో, మొక్కకు మూడు అడుగుల దూరంలో జనుమును పచ్చి రొట్ట ఎరువు పంటగా నాటుకోవాలి. జనుము పూతకు వచ్చిన వెను వెంటనే చిన్న చిన్న ముక్కలుగా కోసి పాదులో చుట్టూ వేయాలి అన్నారు.ప్రతి ఆయిల్ పామ్ మొక్కకు ఇరువైపులా ఒక్కో మైక్రోజెట్ (30 లీటర్లు లేదా 40 లీటర్లు డిశ్చార్జ్ అయ్యేవి) అమర్చుకోవాలి అని సూచించారు.వేసవిలో చిన్న మొక్కలకు రోజుకు 150-165 లీటర్ల నీటిని అందించాలి. చెట్టుకు ఇరుపక్కల ఒక్కో జెట్ కు గంటకు 40 లీటర్ల సరఫరా సామర్థ్యం ఉన్నట్లయితే, రోజుకు 2 గంటలు నీరు అందివ్వాలి. ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో వేసవి కాలంలో ప్రతి చెట్టుకు రోజుకు 250 నుంచి 330 లీటర్ల నీటిని అందించాలి అని తెలిపారు.నీటి ఎద్దడి ఉన్న తోటల్లో మైక్రో జెట్స్ బదులుగా డ్రిపర్ల ద్వారా నీటి తడులు ధప దపాలుగా ఇవ్వాలి.మూడేళ్ళలోపు వయసున్న ఆయిల్ పామ్ మొక్కల్లోని పూగుత్తులను ప్రతి నెల అబ్లేషన్ సాధనంతో రెండు సార్లు తొలగించాలి.ఆయిల్ పామ్ తోటలలో అంతర పంటలు వేసినట్లయితే, ఆయిల్ పామ్‌తో పాటు అంతర పంటలకు కూడా సిఫారసు మేరకు నీరు తప్పనిసరిగా అందేలా చూసుకోవాలి.ఆయిల్ పామ్ రైతులు, రైతు డైరీలలో సిఫారసు చేసిన పద్ధతిలో పోషకాలను తప్పనిసరిగా అందించి అట్టి వివరాలను రైతు డైరీలలో నమోదు చేయాలి.ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో గెలలు కోసిన తరువాత, నరికి ముక్కలు చేసిన ఆయిల్ పామ్ ఆకులను, మగ పూల గుత్తులను, మొక్కజొన్న చొప్పను మరియు ఖాళీ ఆయిల్ పామ్ గెలలను, పాదుల్లో మల్చింగ్ గా పరచాలి.ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో పక్వానికి వచ్చిన ప్రతి గెలను,అల్యూమినియం కడ్డీని లేదా కత్తిని ఉపయోగించి కోయాలి.ఆయిల్ పామ్ తోటల్లో ఎక్కువగా పోషక లోపాలు కనిపించినట్లైతే మట్టి మరియు పత్ర విశ్లేషణ కొరకు నమూనాలు క్రితం పంపనట్లయితే సిఫార్సు చేసిన రీతిలో సేకరించి విశ్లేషణ కొరకు పంపాలి. ఇలాంటి సూచనలతో పాటు మరిన్ని తగుజాత్రులు పాటిస్తూ రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే ఉద్యానవన అధికారులను కలవాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారులు రైతులు పాల్గొన్నారు.

## ఒకరు మృతి

**కాసిపేట,మే 06,సూర్య మేజర్ న్యూస్ :**

మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రామ్ కరణ్ ప్రసాద్,అతని భార్య,ముగ్గురి పిల్లలతో కూలీ పని నిమిత్తం కాసిపేట మండలంలోని పెద్దనపల్లిలోని న్యూ కాలని దగ్గర ఉన్న మామిడి తోటలో ఆదివారం మామిడి కాయలు తెంపి నిద్రపోగా సోమవారం ఉదయం నిద్ర లేచి చూసేసరికి ప్రసాద్ చిన్న కొడుకు దుర్గేష్ కుడిచేతి మట్టపై వాపు కనిపించగా వెంటనే బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి నుండి మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతను చనిపోయాడని డాక్టర్ దృవీకరించాడని, దుర్గేశ్‌కు ఏదైనా



విషపురుగు కుట్టడం వలన గాని, మరేదైనా ఆరోగ్య సమస్య వల్ల కానీ మరణించి ఉంటాడాని కాసిపేట పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేసినట్లు ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## అభివృద్ధి పనులు 4 రోజులలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి

### - జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి 6 మే సూర్య మేజర్ న్యూస్**

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధిలో భాగంగా అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో భాగంగా పోలింగ్ కేంద్రాలు కలిగిన పాఠశాలలలో పనులను 4 రోజులలో యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల కలెక్టర్ సమావేశాలు మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ లతో కలిసి విద్యాశాఖ అధికారులు, ఎన్నికల నోడల్ అధికారులు, పంచాయతీ, గిరిజన సంక్షేమ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ విభాగం అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికలలో 001-ఆదిలాబాద్ (ఎస్. టి.) పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని జిల్లాలో 001-సిర్పూర్, 005-ఆసిఫాబాద్ (ఎస్. టి.) అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ నెల 13వ తేదీన జరగనున్న పోలింగ్ కొరకు జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులలో పోలింగ్ కేంద్రాలుగా ఎంపిక చేసిన పాఠశాలకు ప్రాధాన్యతనిచ్చి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను విద్యుదీకరణ, ఫ్యాన్లు, త్రాగునీరు, మూత్రశాలలు, రాంపుల నిర్మాణం పనులను వేగవంతం చేయాలని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు చేయాలని, పాఠశాలలలో విద్యుత్ నియంత్రిక బోర్డులు అమర్చాలని, పోలింగ్ సిబ్బందికి, ఓటర్లకు ఇబ్బంది లేకుండా పనులు పూర్తి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సారు కొద్దిగా ఇటు చుడరు

**బోథ్, మే 6, సూర్య మేజర్ న్యూస్**

ఖరీఫ్ సీజన్ ఇంకొక నెల రోజులు ఉండగానే విత్తనాల కంపెనీల యొక్క ప్రచారం మొదలైంది. అయితే ప్రచారం మంచిదే కానీ ఇలా చెట్లకు తమ ప్రచారం యొక్క బోర్డులను మొలలతో కొట్టడం వల్ల ప్రతి సంవత్సరం చాలా వరకు చెట్లు చనిపోతున్నాయి. ప్రచారం చేసుకోవడం మంచిదే కానీ ఇలా విత్తన కంపెనీలు చేసే ఈ పని వల్ల ఇటు ప్రజలకు అటు ప్రకృతికి నష్టం జరుగుతుంది. మరి దీనిపైన అటవీశాఖ అధికారులు ఏం చర్యలు తీసుకుంటున్నారో తెలియడం లేదు. ఒకవేళ వేల అటవీ శాఖ అధికారులు వీరిపై చర్యలు గనక తీసుకుంటే మళ్ళీ విత్తన కంపెనీలు ఇలాంటి పనులు చేయవని ప్రజలు భావిస్తున్నారు.



## తెలంగాణా జిల్లాల కుదింపు సరికాదు

**కాగజ్ నగర్, మే 6, సూర్య మేజర్ న్యూస్:**

తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి ఇప్పుడున్న తెలంగాణా జిల్లాలను కుదింపు చేయాలని ఇటీవల ఈ సమస్యను తెరపైకి తీసుకురావటం సరైనదికాదని, దానివల్ల చాలా ఇబ్బందులు ఎదురయ్యే అవకాశాలు ఉన్నాయని, ఈ ఆలోచనను విరమించుకోవాలనీ తెలంగాణ వయోవృద్ధుల సంఘం రాష్ట్ర కార్యదర్శి మార్త సత్యనారాయణ సోమవారం ఒక ప్రకటన లో డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా తీర్మానించారు. గత ప్రభుత్వం ప్రజల సౌకర్యార్థం ప్రజలకు ప్రభుత్వ కార్య క్రమాలు అందుబాటులో ఉండే విధంగా జిల్లాలు ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. లికుమ్రంభీంలి జిల్లా రద్దయి మంచిర్యాల గాని ఆదిలాబాద్ గాని జిల్లా చేస్తే ఉదాహరణకు బెజ్జూరు నుండి మంచిర్యాల లకు 140 కి.మీ., ఆదిలాబాద్ కు 210 కి.మీ. దూరం ఊహించడానికే భయంకరంగా ఉంటుందని, కాబట్టి ఆ ఆలోచన ను విరమించుకోవాలనీ డిమాండ్ చేశారు, ఈ సమావేశంలో సంఘం పదాధికారులు నారాయణ, పూర్ణచంద్రరావు, కలికోటరమణయ్య , యెల్లాగౌడ్, నాగేశ్వరరావు, రామయ్య, పురుషోత్తం, ఉపేందర్, వాహబ్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నిర్వాహక కమిటీ కోఆర్డినేటర్‌గా పెద్దపల్లి కిషన్ రావు నియామకం

**కాగజ్ నగర్, మే 6, సూర్య మేజర్ న్యూస్:**



కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ లోక్ సభకు ఎన్నికల నిర్వహణ కో ఆర్డినేటర్ గా కాగజ్ నగర్ కు చెందిన పెద్దపల్లి కిషన్ రావును నియమించినట్లు (ఎలక్షన్ మేనేజ్ మెంట్ కమిటీ) ఎన్నికల నిర్వాహక కమిటీ రాష్ట్ర కన్వీనర్ కపిలవాయి దిలీప్ కుమార్ సోమవారం ఒక పకటనలో తెలియజేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 5న గాంధీభవన్ లో జరిగిన ఒక సమావేశంలో కోఆర్డినేటర్ గా పెద్దపల్లి కిషన్ రావు కు బాధ్యతలను అప్పగిస్తూ నియామక పత్రాన్ని అందజేసినట్లు వివరించారు. బీసీ రాష్ట్ర నాయకుడిగా, ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా సేవించిన కిషన్ రావు నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## రంజిని-పల్సి గ్రామాలకు బస్సులు నడపాలని గ్రామస్తుల వినతి



**కుబీర్,మే 06,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలంలోని రంజిని గ్రామానికి పల్సి గ్రామం మీదుగా మూడు పూటల బస్సులు నిడపాలని పల్సి గ్రామ పెద్ద డాక్టర్ రాజన్న గ్రామస్తులతో ఆర్టీసీ డిపో మేనేజర్ కు విన్నవించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గతంలో రంజిని-పల్సి గ్రామాలకు గతంలో మూడు పూటల బస్సులు నడిపేవని ప్రస్తుతం బస్సుల రాకపోకలు నిలిచిపోవడంతో ప్రయాణికులకు మరియు విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లోకి చేరికలు

**కాసిపేట,06మే, సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలం నుండి కాంగ్రెస్ పార్టీలోకి సోమవారం భారీ ఎత్తున చేరికలు జరిగాయి. మండలంలోని పలు గ్రామాల నుండి యువకులు,వివిధ పార్టీల నాయకులు భారీ ఎత్తున కాంగ్రెస్ లోకి చేరారు. పార్టీలోకి చేరిన వారికి బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీ కృష్ణ ను భారీ మెజారిటీతో గెలిపించాలని సూచించారు. పార్టీలోకి చేరిన వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపుకై కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్,మాజీ జడ్పీటిసి రౌతు సత్తయ్య, పుస్కూరి వంశీ కృష్ణారావు , మైధం రమేష్, గొలేటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

## కవాతు నిర్వహించిన పోలీసులు

**కాసిపేట,06మే,సూర్య మేజర్ న్యూస్ :**

కాసిపేట మండలంలోని దేవాపూర్‌లో సోమవారం పోలీసుల ఆధ్వర్యంలో కవాతు నిర్వహించారు. దేవాపూర్ లోని ఆటో స్టాండ్



నుండి కవాతు ప్రారంభించి,గ్రామంలో తిరిగారు.పోలీసులు మాట్లాడుతూ రాబోయే ఎంపీ ఎన్నికల్లో ఓటు హక్కు కలిగిన వారందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తుగా కవాతు నిర్వహించారు. కార్యక్రమంలో మందమర్రి సీఐ శశిధర్ రెడ్డి, దేవాపూర్ ఎస్ఐ ఆంజనేయులు,కేంద్రబలగాలు పాల్గొన్నారు.

## మొక్కజొన్న విన్నర్ రకం క్షేత్ర ప్రదర్శన



**పెంచికల్పేట,06మే,సూర్య మేజర్ న్యూస్**

పెంచికల్పేట మండలంలోని గుంట్లపేట బస్టాండ్ సమీపంలో రైతు వ్యవసాయ క్షేత్రంలో నూజివీడు సీడ్స్‌కు చెందిన మొక్కజొన్న విన్నర్ రకం రైతులతో కలిసి క్షేత్ర ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నూజివీడు సీడ్స్ ఏరియా మ్యానేజర్ రాజబాబు మాట్లాడుతూ విన్నర్ మొక్కజొన్న రకం మేలైన రకమైన, చీడ పీడలను తట్టుకోవడంతో పాటు ఎటువంటి తెగుళ్ల సమస్య రాదన్నారు. యాసంగిలో సాగు చేసిన రైతులకు మంచి దిగుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ సందర్భంగా మొట్లగూడ, పోతేపల్లి, గుంట్లపేట, బొంబాయిగూడ, చేడ్వాయి గ్రామాల నుండి హాజరైన రైతులకు నూజివీడు సీడ్స్ వారి పత్తి, వరి, మొక్కజొన్న నూతన ఉత్పత్తుల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో లోకల్ డీలర్ వెంకటేష్ నూజివీడు సీడ్స్ మార్కెటింగ్ ఆఫీసర్ సంతోష్, రైతులు కైలాసం, బోయిర జై.వెంకటచలం, వెంకటేష్, రామన్న తదితరులు పాల్గొన్నారు.

ఉదయం పూటనే ఉపాధి హామీ పనులు

## ఉదయం పూటనే ఉపాధి హామీ పనులు.

**నేరడిగొండ, ఏప్రిల్ 6, సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని రాజూర గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఎంపీడీవో రాజ్ వీర్ పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పనులు సక్రమంగా చేయాలని జాబ్ కార్డు లేనివారికి జాబ్ కార్డు కల్పించాలని ఎండలు ఎక్కువగా ఉన్న కారణంగా ఉదయం పూటనే పనులు ప్రారంభించలని ఉపాధి హామీ కూలీలకు సూచించారు , ఉపాధి హామీ కూలీలకు నీరు, టెంట్ సౌకర్యం కల్పించాలని మాట్లాడారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాజ్ వీర్ ఉన్నారు.



సూర్య www.suryaa.com

మంగళవారం 07 మే 2024

## డిగ్రీ విద్యార్థులకు తప్పని ఎండ తిప్పలు



**నిర్మల్ ,మే 6, సూర్య మేజర్ న్యూస్**

కాకతీయ డిగ్రీ పరీక్షలు రాసే విద్యార్థులకు ఎండ ఇబ్బందులు తప్పడం లేదు. నిర్మల్ జిల్లాలో నేటి నుంచి కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ పరీక్షలు ప్రారంభమైన విషయం తెలిసిందే. మధ్యాహ్నం డిగ్రీ సెమిస్టర్ 2 పరీక్షలు ఉండడంతో విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు సమయాని కన్నా ముందే చేరుకున్నారు. పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు ఎండ నుంచి తప్పించుకునేందుకు చెట్ల వద్ద నిలబడే పరిస్థితి నెలకొంది.

## పెళ్లయిన నాలుగు రోజులకే...

### కాపురం చేయకుండానే .... నవ వధువును ఇంటికి పంపిన వరుడు

### - వరుడి ఇంటి ఎదుట బాధిత కుటుంబం ఆందోళన

### - ఇంటికి తాళం వేసి వెళ్లి పోయిన వరుడు

### - ఆలస్యంగా వెలుగులోకి ఘటన

**బెల్లంపల్లి, మే 6, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మండలం కాసిరెడ్డిపల్లి గ్రామంలో పెళ్లైన నాలుగు రోజులకే నవ వదువును ఇంటి వద్ద వదిలేసి వెళ్ళిన వరుడు. ఈ సంఘటన ఆదివారం చోటు చేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వధువు కుటుంబీకుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి.బెల్లంపల్లి మండలం కాసిరెడ్డిపల్లె గ్రామంలో ఆదివారం ఓ నవ వధువు వరుడి ఇంటి ముందు బంధువులతో కలిసి ఆందోళన చేసింది. సదరు నవ వదువు కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం గత నెల ఏప్రిల్ 24 వతే దీన కాసిరెడ్డిపల్లెకు చెందిన సుంకరి ప్రవీణ్ కు మంచిర్యాలకు చెందిన ఓ యువతి(22)తో వివాహమైందని పెళ్లయిన నాలుగు రోజులకే తన భర్త వదువును ఆమె తల్లిగారి ఇంటికి తీసుకువెళ్లి విడిచిపెట్టాడని వారు పేర్కొన్నారు. ఎలాంటి కారణాలు లేకుండా తమ కూతుర్లు తమ ఇంటి వద్ద వదిలిపెట్టి వెళ్లిన వరుడి పై పోలీసులు చర్యలు తీసుకొని తమ కుటుంబానికి న్యాయం చేయాలని వారు వరుడు ఇంటి ఎదుట దాదాపు 3 గంటల పాటు ఆందోళనకు దిగిన తమను పట్టించుకోలేదని నవవధువు కుటీంభీకులు పేర్కొన్నారు. తమ కూతురును పెళ్లి చేసుకున్న సుంకరి ప్రవీణ్ పెళ్లయిన నాలుగవ రోజునే తమ కూతురును ఇంటి వద్ద వదిలిపెట్టి వెళ్ళాడని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై తాము వరున్ని ప్రశ్నిస్తే మీ కూతురు అన్నం తినలేదని జ్యూస్, క్యారెట్లు మాత్రమే తిన్నదని చెప్పాడని వారు తెలిపారు.ఏమైన జరిగిందా అని అడిగితే విస్తు పోయే విషయాలు వెల్లడించడం తమను ఆందోళన గురిచేసింది అన్నారు. మీ కూతురు నచ్చలేదని పేర్కొంటున్నాడని కుటుంబ బయట పంచాయతీలో మాట్లాడదామంటే ఆయన రావడంలేదని తాము ఇంటి ఎదుట ఆందోళన చేస్తుండగా ఇంటికి తాళం వేసి కుటుంబీకులతో సహా వరుడు ఇంటి నుంచి వెళ్లిపోయాడని వారు ఆరోపించారు. ఈ విషయంపై సెల్ ఫోన్ లో మాటలు పలుసార్లు మాట్లాడగా ఆయన నుంచి ఎలాంటి స్పందన లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. వరుడి తల్లిదండ్రులను కూడా ఈ విషయంపై ప్రశ్నించగా వారు తెలిసి తెలియనట్టుగా వేధిస్తూ తమ కూతురు కు పెళ్లైన నాలుగు రోజులకే పెళ్లనే నూరేళ్ళ పంటను నాలుగు రోజుల్లోనే మంట గలిపాడని వారు పేర్కొన్నారు. ఈ విషయమై పంచాయతీ పెట్టుకుని చర్చిద్దామని అడిగితే ఎలాంటి సమాధానం చెప్పడం లేదని వధువు బంధువులు ఆరోపించారు.పెద్దల సమక్షంలో పంచాయితీ చేసుకుందామని ఫోన్ చేసి అడిగితే అమ్మాయితో కాపురం చేయడం ఇష్టం లేదంటూ, ఇంటికి వస్తే తాళం వేసుకొని బయటకు వెళ్లి పోయారని ఆరోపిస్తూ బంధువులు ఇగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంపై తాళ్ళ గురిజాల ఎస్సై జీ నరేష్ ను సంప్రదించగా ఇరు వర్గాలను సోమవారం తాళ్ళ గురిజాల పోలీస్ స్టేషన్ కు పిలిపించామని ఎస్సై తెలిపారు. ఈ మేరకు బెల్లంపల్లి రూరల్ సీఐ అఫ్జలొద్దీన్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ నిర్వహించగా వరుడు ప్రవీణ్ వధువు వంకర మెడలతో ఉందని ఆమె ఆరోగ్యం బాగోలేకున్నా అన్ని విషయాలు దాచిపెట్టి తమకు పెళ్లి జరిపించారని పేర్కొంటున్నాడని ఎస్సై తెలిపారు. వారం రోజుల తర్వాత విచారించుకొని రావాలని ఇరు వర్గాలకు సిఐ సూచించినట్లు తెలిపారు.

## కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పని వేళలు మార్చండి

### - బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

**మందమర్రి టౌన్, మే 6, సూర్య మేజర్ న్యూస్.**

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్న నేపథ్యంలో సింగరేణి కార్మికుల ఆరోగ్య దృశ్యా యాజమాన్యం వెంటనే కార్మికుల పని వేళల మార్పునకు తక్షణమే చర్యలు చేపట్టాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య సోమవారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి సంస్థ, జాతీయ సంపదను వెలికి తీసే క్రమంలో కార్మికుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని, యాజమాన్యం తక్షణమే వేసవి ఉపశమన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి సంవత్సరం వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని షిఫ్ట్ సమయాలను మార్పు చేసుకోవడంతో పాటు కార్మికులకు వేసవికాలం ఎండ తీవ్రత నుండి ఉపశమనం కలిగించేలా మజ్జిగ ప్యాకెట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేయాలన్నారు. అదేవిధంగా షిఫ్ట్ సమయాలు ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 5 గంటల నుండి రాత్రి 11 గంటల వరకు పని వేళలు ఉండేలా తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికుల ఆరోగ్యానికి సంక్షేమానికి, పెద్దపీట వేస్తామని చెబుతున్న యాజమాన్యం ఆచరణలో సాధ్యమయ్యే పరిష్కార మార్గంగా ఆలోచించాలని కోరారు. వెంటనే యాజమాన్యం వెంటనే పని వేళలు మార్చాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి ఏరియా ఉపాధ్యక్షుడు అప్పాని శ్రీనివాస్, కార్యదర్శి వి సజంధర్ తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా నాగపూర్ అంబేద్కర్ దీక్ష భూమి యాత్ర

**మందమర్రి టౌన్, మే 6, సూర్య మేజర్ న్యూస్.**

బోధించు, సమీకరించు, పోరాడు' అనే అంబేద్కర్ బోధనల నినాదంతో అంబేద్కర్ ఐడియాలజీ మాదిగ యువజన సంఘం మందమర్రి పట్టణ శాఖ ఆధ్వర్యంలో 50 మంది యువకులు నాగపూర్ అంబేద్కర్ దీక్ష భూమి యాత్రను విజయవంతం చేశారు. బీసీ, ఎస్సి, ఎస్టి, మైనారిటీల రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా, యువత జ్ఞాన లోకం వైపు పయనించేలా అంబేద్కర్ ఆలోచన విధానం బోధించు సమీకరించు నినాదంతో శనివారం నాగపూర్ కు బయలుదేరిన వీరు అంబేద్కర్ మ్యూజియం, డ్రాగన్ టెంపుల్, లోక్ యూనివర్సిటీ తదితర వాటిని సందర్శించి నాగపూర్ యాత్రను విజయవంతం చేశారు. ఈ యాత్రలో గాలిపెల్లి సురేందర్, మంతని సుమన్, తుంగపిండి ఉపేందర్, వేల్పుల కిరణ్, రామంచి తిరుపతి, దాసరి శ్రావణ్ కుమార్, వడ్లూరు వేణు, కన్నూరి రాంబాబు, రాంపెల్లి శ్రీను, లింగంపల్లి శ్రీధర్ తదితరులు యాత్రలో పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసిన పోలీస్ సిబ్బంది

**నిర్మల్ ప్రతినిధి ,మే 6, సూర్య మేజర్ న్యూస్**

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. నిర్మల్ డివిజన్ పరిధిలోని ఓటర్లు స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. సోమవారం నిర్మల్, దిలావర్పూర్ ఎస్సైలు సుమలత, సుమాంజలి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు దాఖలు చేశారు.



## బెల్లంపల్లి అశోక్ నగర్‌లో పిచ్చి మొక్కలను సొంత ఖర్చుతో తొలగింపజేసిన స్వరూప రియాజ్



**బెల్లంపల్లి టౌన్, ఏప్రిల్ 6 సూర్య మేజర్ న్యూస్**

బెల్లంపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ఆదేశానుసారం మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో సమస్యలు పరిష్కరించాలని వార్డు ఇన్చార్జిలను ఆదేశించడంతో ఉదయం7 గంటలకు 26 వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ స్వరూప రియాజ్ వార్డులోభాగమైన అశోక్ నగర్ ఏరియాలో కాలువలు పిచ్చి మొక్కలు చెట్లు పెరగడం తో వార్డు ప్రజలు ఇబ్బంది గా ఉందని స్వరూప రియాజ్ దృష్టికి తీసుకురావడంతో స్పందించి ఉదయం సొంత ఖర్చుల తో కాలువలు, పిచ్చి మొక్కలను పీకించి తను సైతం వార్డు వాసిగా చేయూతను అందించడం విశేషం. వార్డువాసులు ఇట్టి విషయంపై స్పందించి ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడు కావాలని అన్నారు.

## లెదర్ పార్క్ పునః ప్రారంభానికి ఎమ్మెల్యే వివేక్ హామీ

**మందమర్రి టౌన్, మే 6, సూర్య మేజర్ న్యూస్.**

పట్టణంలోని లెదర్ పార్క్ ను పునః ప్రారంభిస్తే సుమారు 25 వేల మంది స్థానిక నిరుద్యోగ యువతీ యువకులకు ప్రత్యక్షంగా పరోక్షంగా ఉపాధి కలుగుతుందని ఎమ్మార్పీఎస్ మాదిగ సంఘం నాయకులు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామిని కోరగా వారు సానుకూలంగా స్పందించి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తుంగపిండి రాజేష్ కుమార్, మంచిర్యాల జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు కొంకటి రవీందర్ తెలిపారు. సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ఎమ్మార్పీస్ మాదిగ సంఘం కాంగ్రెస్ పార్టీకి పూర్తి మద్దతు ప్రకటిస్తున్నమని వెల్లడించారు. వివేక్ వెంకటస్వామి ఆయనో కీర్తి కిరీటమని, సుధీర్ఘ రాజకీయ జీవితంలో ఎన్నో మైలు రాళ్ళను చూసి విజయ తీరాలను అందుకున్నారని, వారు తెరిచిన పుస్తకంలో తెల్ల కాగితం లాంటి వారని, అలాంటి వారి తనయుడు గడ్డం వంశీకృష్ణను రికార్డు మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఎమ్మార్పీస్ మాదిగ సంఘం తరపున పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ గడప గడపకు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ శనిగారపు రాజేశం, నియోజకవర్గం ఇంచార్జీ తిప్పారపు రమేష్, చిప్పకుర్తి మల్లేష్, వడ్నాల రాజేశ్వరి, కార్యకర్తలు నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మాసాయిపేట గ్రామ నూతన కమిటీ ఎన్నిక

**కడెం,మే 6, సూర్య మేజర్ న్యూస్ :**

కడెం మండలంలోని మాసాయిపేట గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులను సోమవారం రోజున ఎన్నుకోవడం జరిగింది. ఇందులో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా ఎస్ కె హైమద్, ఉపాధ్యక్షులుగా తోట్ల ఓజన్న, దుర్గం పోషాన్న, కోశాధికారిగా నీలి అరవింద్ ను గ్రామ ప్రజలు ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికైన హైమాద్ మాట్లాడుతూ భవిష్యత్తులో , ప్రజల , నాయకుల సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ఇందులో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

